తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
19 మార్చి 2024
పేజీలు : 08
Follow :

### పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు
## బాధ్యతతో పని చేయాలి




- **రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..**

**వరంగల్ ప్రతినిధి, మార్చి 18( జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో బాధ్యతతో పని చేయాలని 15 -వరంగల్ ఎస్సి పార్లమెంట్రి టర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హన్మకొండ, జనగామ, భూపాలపల్లి, జిల్లా ఎన్నికల అధికారులు/కలెక్టర్లు సిక్తా పట్నాయక్, షేక్ రిజ్వాన్ బాషా, భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కుమార్, డిసిపి లతో కలసి వరంగల్-15 ఎస్సి పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట్, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఏఆర్ ఓలు,ఉప ఎన్నికల జిల్లా అధికారులు, జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయా అసంబ్లీ సెగ్మెంట్లలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఏఆర్ఓలు డాక్టర్ అశ్విని మిగతా 2లో..

# రామాలయ కమిటీపై రగడ



- బయ్యారం రామాలయ నూతన కమిటీ ఏర్పాటుపై మండిపడ్డ బహుజనులు
- కమిటీలో అగ్ర వర్ణాలే... దళిత,గిరిజన-ఆదివాసీలకు చోటు ఇవ్వరా!?
- గుట్టుచప్పుడు కాకుండా కమిటీ ఎన్నికపై ఆంతర్యమేమిటి!?:ఎమ్మార్పిఎస్ నాయకులు
- గ్రామస్తులకు పక్కనపెట్టి పొరుగూరి వారికి కమిటీలో స్థానమెందుకు!?
- అగ్రవర్ణాలకే కాకుండా ఇతరులకు రామాలయం కమిటీలో స్థానామివ్వాలి:స్థానికులు

**బయ్యారం, మార్చి18(జనంసాక్షి):** ఎన్నో ఏళ్లుగా బయ్యారం రామాలయం అభివృద్ధికి నోచుకోలేదు.గత కమిటీ సభ్యులు దశాబ్ద కాలంపాటు పాలనలో ఉన్న నిధుల లేమితో ఇన్నేళ్ల గుడి ఆలనా పాలనా నామమాత్రంగానే కొనసాగిందని చెప్పాలి.అయితే గత కమిటీ సభ్యులు బాధ్యతలనుండి వైదొలగడంతో రానున్న శ్రీరామ నవమి వేడుకల సమయం వరకు ఆలయాన్ని ముస్తాబు చేయాలన్నా, అప్పటిదాకా గుడి బాధ్యతలు చూసుకోవాలన్నా నూతన కమిటీ ఏర్పాటు తప్పనిసరి కావడంతో గతంలో ఆలయ పర్యవేక్షణ బాధ్యతలు చూసినవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బయ్యారం కోదండ రామాలయ నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. కమిటీ ఏర్పాటు



కావడమే ఆలస్యం నూతన కమిటీ గుడి ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమం మొదలుపెట్టడంతో పాటు ఆలయానికి నూతన సొబగులు అద్దే పనిలో నిమగ్నమయ్యారు. అందుకు అవసరమయ్యే నిధులను కమిటీ సభ్యులే వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఆలయ నూతన కమిటీ ఏర్పాటయిన మొదటి రోజు నుండే గ్రామంలో కమిటీ ఏర్పాటుపై సామాజిక మాధ్య మాలు వేదికగా విమర్శలు గుప్పుమంటున్నాయి.

బయ్యారం గ్రామ ప్రజలకు తెలియకుండా హడావిడిగా వేసుకున్న రామాలయం కమిటీని వెంటనే రద్దు చేయాలని,గ్రామంలో పుట్టి పెరిగిన వారిని కాదని పొరుగూరి నుండి వచ్చి స్థిరపడిన వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని,రామాలయం మిగతా 2లో..

# పార్టీ మారింది కబ్జాలకేనా?

- **ప్రభుత్వ భూమి ఫలహారమేనా?**

**రామకృష్ణాపూర్, మార్చి 19 (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా సర్వే నెంబర్ ఏడు లోగల ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అధికార పార్టీ నాయకుడే తెర వెనకుండి తతంగమంతా నడిపిస్తున్నాడని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకుడు ప్రభుత్వం మారగానే, మళ్లీ పార్టీ మారి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మారినా సరే మా అధికారం మాత్రం పోదు అనే దురాలోచనలో నాయకుడు ఉన్నట్లు తెలుస్తోంది. తెర ముందు తమ్ముడిని నిలిపి తెరవ వెనక తతంగమంతా నడిపిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమిని చదును చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి ఆక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఆ స్థలం కాలనీవాసులు చెత్త వేసేందుకుఉపయోగించినట్లు తెలుపుతున్నారు.కానీ ఆ స్థలం మాదే అంటూ ఒక పేపర్ సృష్టించి స్థలాన్ని కబ్జా చేస్తున్నారని కాలనీ ప్రజలు అంటున్నారు. రాత్రికి రాత్రి జేసిబి నీ పెట్టి భూమిని చదును చేసి, పెన్సింగ్ వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ భూమి ప్రభుత్వ భూమి అని ప్రజలు వెళ్లి అడగగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, కాలనీ ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాతన్ పల్లి మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డుల్లో కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికార యంత్రాంగం సర్వశక్తుల ప్రయత్నిస్తుంది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా సరే సంబంధిత అధికారులు ఇటువైపు ఎందుకు రాలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కబ్జాలు చేసేందుకు



విశ్వప్రయత్నం చేసి విఫలమైన కొంతమంది ఇప్పుడు తిరిగి ఆభూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వారిప్రయత్నాలకు బడా నాయకులు సైతం ఆపన్న హస్తం అందిస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని సులభ్ కాంప్లేక్స్ సమీపంలో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు తెలుస్తోంది. కబ్జాకు గురవుతున్న భూమి పక్కననే గతంలో ప్రభుత్వ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.21వ వార్డులో కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులుచర్యలుతీసుకోవాలని, మిగతా వార్డుల్లో సైతం ప్రభుత్వ భూమిని రక్షించేందుకు ఫెన్సింగ్‌లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వభూములు మిగతా 2లో..



### నష్టపరిహారం చెల్లించాలని
## ఓసీ2 రోడ్డుపై రైతుల ధర్నా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి ఓసి 2 గని కోసం భూములు కోల్పోయిన తమకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం సమీపంలోని ఫకీర్ గడ్డ, ఆకుదారి వాడా గ్రామాల రైతులు ఓసి2 - 1ఇంక్లైన్ రోడ్డుపై బైఠాయించి, ధర్నా చేశారు. బాధిత రైతుల ధర్నాతో రోడ్డుపై బొగ్గు లారీలు నిలిచిపోయినాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం ఓసీ 2 కోసం తమ భూములు స్వాధీనం చేసుకున్నదని అప్పటినుంచి ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని, ఓసి గని నుంచి వచ్చే దుమ్ము ధూళి ద్వారా ఎంతోమంది తమ కుటుంబ సభ్యులు రోగాల పాలవుతూ మిగతా 2లో..

# అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు

- **పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ములుగు డిఎస్పి రవీందర్**

**ములుగు ప్రతినిధి,మార్చి18(జనం సాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాలతో ములుగు పట్టణం,మల్లంపల్లి, జాకారం, వెంకటాపూర్, బండారుపల్లి లో గల పరీక్ష కేంద్రాలను ములుగు డిఎస్పి రవీందర్ పరిశీలించి అధికారులకు సిబ్బందికి తగు జాగ్రత్తలు




సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పరీక్షల పర్యవేక్షణ అధికారికి,పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు నిర్దిష్టమైన సూచనలు ఇవ్వడం జరిగినది. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరిగినది. ఎటువంటి వారైనా ఏ హోదాలో గల వారైనా వారి వద్ద ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సిబ్బందికి తెలియజేశారు.

## రెడ్డిక సంఘం అధ్యక్షులుగా ఒడిసెల శ్రీనివాస్



**నిర్మల్ బ్యూరో, మార్చ్ 18 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణ రెడ్డిక సంఘం ఎన్నికలు ఆదివారం బంగల్పేట్ మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. అధ్యక్షులుగా ఒడిసెలశ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పడిగేల దేవేందర్, ఎడిపెల్లి రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శిలుగా కిన్నెర్ల రవి,పోనుకంటి శంకర్, కార్యదర్శిగా గంగిరెడ్ల నర్సారెడ్డి,కోశాధికారిగా బండారి లక్ష్మణ్, సభ్యులుగా జంగిటి మనోహర్, చంద్రశేఖర్, జంగిటి నారాయణ, మల్లేశ్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఒడిసెలశ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,సభ్యులందరు ఐక్యతతో ముందుకు వెల్దామన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రామారావు



**నల్లబెల్లి మార్చ్ 18 ( జనం సాక్షి):** నల్లబెల్లి మండల నూతన ఎస్సైగా బి రామారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వర్తించిన నైనాల నగేష్ బదిలీపై వెళ్లగా అతని స్థానంలో రామారావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ మండల ప్రజలకు చట్టపరమైన సమస్యలు ఏర్పడితే నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు బాధ్యతతో పని చేయాలి

తానాజీ వాకడే, కే శ్రీనివాస్, డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, రాధిక గుప్తా, వై వి గణేష్, ఉప ఎన్నికల అధికారులు పీయూష్ కుమార్, సంధ్యారాణి, రాధిక గుప్తా, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజవర్గం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణకు పరిష్ఠ ఏర్పాట్లు చేయాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో నవీకరించిన బిఎల్ ఓ వివరాలు, ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా జిల్లా తల నిర్వహణ ప్రణాళిక, క్లిష్టమైన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలైన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వి వి టి, అకౌంట్ టీమ్స్, సెక్టార్ ఆఫీసర్ల నియామకం, ఎంసీఎంసి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల సిబ్బందికి శిక్షణ, 4 జిల్లాల ధరల పట్టికలో రేట్లు ఒకే రకంగా ఉండాలని, నోడల్ అధికారుల నియామకం, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఓటింగ్ శాతం పెంచుటకు కార్యక్రమా లలో భాగంగా క్యాంపస్ అంబాసిడర్లు, స్పెషల్ పోలింగ్ కేంద్రాలు, ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్లు, ఓటర్స్ అవేర్నెస్ ఫోరంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతుల కల్పన, ఎన్నికల విధులు నిర్వహణ, సామగ్రి పంపిణీ కు వాహనాల సమకూర్చన, సెక్టార్ రూట్ మ్యాప్ ల సంసిద్ధత తదితర అంశాలపై ఈ సందర్భంగా కూలంకషంగా సమీక్షించారు.

## నష్టపరిహారం చెల్లించాలని ఓసీ2 రోడ్డుపై రైతుల ధర్నా

మరణిస్తున్నారని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి తమను సురక్షిత ప్రాంతానికి తరలించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఓసి 2 గనిని స్తంభింప జేస్తామని హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి జిఎం బల్లారి శ్రీనివాస్ ఫోన్ చేసి రైతులతో మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ఈ నెల 25 లోపు సింగరేణి చైర్మన్ తో కల్పించి మాట్లాడిస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ 25 లోపు తమకు న్యాయం




జరగకుంటే ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలిపి రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్ర రమేష్ గౌడ్, బుర్ర రాజయ్య, సెగ్గం శంకర్, ఎస్ కే యాకూబ్, కోల రాయమల్లు, బుర్ర మనోజ్, ఇస్లావత్ హాతీరాం నాయక్, ఇస్లావత్ సమ్మయ్య, భీమనపల్లి మహేందర్, బుర్ర అనిల్, సెగ్గం ఎల్లారం, బుక్క రవి, దాస్యం రవికుమార్, కంచర్ల బాలయ్య, రాజేందర్ నాయక్, ఇస్లావత్ సమ్మయ్య, ఇస్లావత్ బాలు నాయక్, గుర్రం కిష్టయ్య, కెక్కర్ల మధున, మేడిపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ కమిటీపై రగడ

కమిటీ ఆలయ కమిటీ లా లేదని,రెడ్డి,కమ్మ కుల కమిటీలా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గ్రామానికి సంబందించిన ఆలయంలో గ్రామస్తులం దరినీ మమేకం చేసుకుంటూ వెళ్లాలని,గుట్టుచప్పుడు కాకుండా కమిటీ వేసుకోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్ని స్తున్నారు. నూతన కమిటీ బాధ్యులు ఆర్థికంగా ముందుండి ఆలయాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్తున్నారనే విషయం వాస్తవం. అయితే దీనిపై డబ్బున్నోడికేనా రామాలయం కమిటీలో స్థానమా!? ఇతర కులాల నుండి ముందుకు వచ్చే ఆలోచన ఉన్న వారిలో సంపన్నులూ ఉన్నారని, అలాంటప్పుడు వారికెందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న రామాలయం కమిటీని చూస్తుంటే రెడ్డి, కమ్మ కులాలకు సంబంధించినట్లే ఉంది తప్ప మిగిలిన కులాలకు ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితి ఎక్కడ కనబడటం లేదు. కేవలం డబ్బున్నోడికే,రాజకీయ పలుకుబడి ఉన్నోడికే కమిటీలో స్థానం కల్పించారు తప్ప సామాన్య దళిత, గిరిజన, ఆదివాసి ప్రజలకు స్థానం కల్పించలేదు. గ్రామ ప్రజలకు తెలియకుండా వేసుకున్న రామాలయం కమిటీని వెంటనే రద్దు చేసి అన్నీ కులాలకు ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కొందరు నూతన కమిటీ ని స్వాగతిస్తూనే కమిటీ సభ్యుల పునర్నిర్మాణానికి ఆలోచన చేయాలని సలహా ఇస్తున్నారు.

## పార్టీ మారింది కబ్జాలకేనా?

కబ్జాచేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ పార్టీ నాయకులైనా సరే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని స్థానిక చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని పుర ప్రజల కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమి అయితే కాపాడుతాం : మందమర్రి తాహసిల్దార్ చంద్రశేఖర్**

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 21వ, వార్డు భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా లోని సులబ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయంపై మందమర్రి తాహసిల్దార్ చంద్రశేఖర్ ను వివరణ కోరగా అది ప్రభుత్వ భూమి అయితే ఖచ్చితంగా కాపాడి తీరుతామని, కబ్జాకు గురైన భూమి విచారణ లో ప్రభుత్వ భూమి అని తేలితే చుట్టూ పెన్సింగ్ వేస్తామని,సూచిక బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ అన్నారు.

21 వ వార్డు కౌన్సిలర్ ను వివరణ అడుగగా భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాంతంలోని సర్వే నెంబర్ 7 లో గల ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ ప్రజా ప్రతినిధి తమ్ముడు కబ్జా చేస్తున్నాడనితెలిసిందనిఅన్నారు. మందమర్రి తాహసిల్దార్ కు సమాచారం అందించామని అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కు కూడా సమాచారం అందించామన్నారు.

## పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



**ములుగు ప్రతినిధి,మార్చి18(జనం సాక్షి):** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. సోమవారం ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రహారి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అదనపుకలెక్టర్ అన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్, ఎస్సై

**భీమిని, మార్చి 18, (జనంసాక్షి) :** భీమిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం నాలుగు పాఠశాలల నుండి 94 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రమేష్ తెలిపారు. వెంకటాపూర్ విగామ కస్తూర్బా భీమిని పాఠశాలల నుండి పరీక్షలకు హాజరయ్యారని, భీమిలి జిల్లా పరిషత్ పాఠశాల నుండి 38 మంది పరీక్షకు హాజరైనట్లు డివో తెలిపారు. తాసిల్దార్ బికర్ణ దాస్, ఎస్సై విజయ్ కుమార్ సందర్శించి పర్యవేక్షించారు.

# ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహించాలి

- **జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ములుగు (ప్రతినిధి,మార్చి18(జనం సాక్షి):** పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని,కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలిసి ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, వివిస్టి,సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎలక్షన్ కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్ కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధివిధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని,నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని,కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ప్రచారంలో భాగంగా కుల,మత,వర్ణ,వర్గం,ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం మరియు బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం కోసం జిల్లాలో ఎంసిసి సర్వేలెన్సు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు నేరుగా సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిశీలించి అప్డేట్ చేయాలని అన్నారు. సెక్టర్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- **ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**
- **కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగుర్లపల్లి మాజీ సర్పంచ్, కనిపర్తి ఎంపీటీసీ**
- **కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**రేగొండ, మార్చ్18(జనం సాక్షి):** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరికలు ముమ్మరం చేశారు. ఇదే తరుణంలో భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలానికి చెందిన నాగుర్లపల్లి గ్రామ సర్పంచ్ కుంట తిరుపతి,కనిపర్తి గ్రామ ఎంపీటీసీ సుష్మా స్వరాజ్ తండ్రి బల్గురి కోనారావు తో పాటు మరో యాభై మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో సోమవారం హన్మకొండలోని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాగా పార్టీలో చేరిన వారందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్తన్న పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యూత్ కాంగ్రెస్ గ్రామ ప్రెసిడెంట్ ముత్యాల అజయ్ తో పాటు ముఖ్య నాయకులు చేరిక భుజంగరావు, వేల్పుల శ్రీకాంత్, పొన్నాల రాజు, పోశాల కరుణాకర్, ముత్యాల చంటి, ఎలవేన అనిల్, వంగరి రాజు, పుట్ట రాకేష్, కుంట దేవేందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి బాబు రావు,పున్నం రవి,బండారి దేవేందర్,బోయిని వినోద్, నాంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**కొడకండ్ల, మార్చి 18(జనం సాక్షి) :** చెరువులో చేపల వేట కు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. శ్రవణ్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మక్కపల్లి గ్రామానికి వరికుప్పల ప్రవీణ్ (25) సోమవారం ఉదయం గ్రామంలోని సమీపంలో ఉన్న నల్ల కుంట చెరువులో చేపలు పట్టడానికి కుటుంబ సభ్యులైన వరుకుప్పల సమ్మయ్యా, వరికుప్పల చిరంజీవిలతో కలిసి వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ నీటిలో మునిగి చనిపోయాడని తల్లి వరికుప్పల సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పంచనామా కోసం జనగామ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు.

## ఉపాధి, శిక్షణ నుంచి ఉద్యోగ నోటిఫికేషన్

**ములుగు (ప్రతినిధి,మార్చి18(జనం సాక్షి):** ములుగులో లీగల్ సర్వీసెస్ అథారిటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 26 మార్చి 2024 వరకు ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయం,ఆఫీస్ అసిస్టెంట్/ క్లర్క్ (01), జీతం: రూ.20,000,అర్హతలు: డిగ్రీ ప్లస్ టైపింగ్ (40 వర్డ్స్ ఫర్ మినట్స్),2.రిసెప్షనిస్ట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (టైపిస్ట్") (01),జీతం రూ.15,000. అర్హత: డిగ్రీ రిటర్న్ స్కిల్,టైపింగ్ (40 వర్డ్స్ ఫర్ మినట్స్) ఆఫీస్ ఫన్ (ముని/అటెండెంట్) (01), పే రూ.14,000,విద్యార్హత 7వ తరగతి ఉత్తీర్ణత ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ములుగు జిల్లా ఉపాధిహామీ అధికారి పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు.

## లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి..

- **జిల్లా ఉప ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి**



**వరంగల్ (ప్రతినిధి:మార్చి 18 (జనం సాక్షి) :** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలని జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియామావళిని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగదు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా,అదే విధంగా నెలలో 10 లక్షలు పైబడి నగదు డ్రా చేసిన గానీ లేదా ట్రాన్స్ఫర్ చేసిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజూ ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ఆన్ లైన్ లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురి చేయుటకు గాను ఒకే అక్కౌంట్ తో వివిధ అక్కౌంట్లకు యు.పి.ఐ. ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్ల ద్వారా డబ్బులు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ చేయాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధికారులు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వ్యవహరించాలని , ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రాం రెడ్డి, జిల్లా లీడ్ బాంక్ మేనేజర్ హవేలి రాజు, ఎస్బిఐ, సిబిఐ, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, లీడ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఇండియన్ తదితర బ్యాంకుల చీఫ్ మేనేజర్లు, ఎంజిఎం లు, బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించాలి : పోరిక బలరాం నాయక్



**ఏటూరునాగారం, మార్చి 18(జనంసాక్షి) :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ నాయకత్వంలో మండల అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతనలో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నా పై నమ్మకంతో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమించిందని గతంలో నేను అధికారంలో ఉన్నప్పుడు కూడా ఏటూరునాగారం మండలం అనేక అభివృద్ధి పనులు చేశాను ఇప్పుడు కూడ నన్ను మీరు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించడం కోసం కష్టపడాలని కోరారు.

## పురుగుల మందుతాగి ఒకరు మృతి

**దంతాలపల్లి మార్చి 18(జనం సాక్షి):** క్రిమిసంహారక మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హనుమకొండలోని ఎన్ ఎస్ ఆర్ ఆస్పత్రిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై కరుణాకర్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని రామంజపురం గ్రామానికి చెందిన భయ్యా ఉప్పలయ్య ( 55) మార్చ్ 15 రోజున పురుగుల మందు త్రాగగా, హన్మకొండ ఎన్ ఎస్ ఆర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని. మృతుడి కొడుకు హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

## చెక్ పోస్టుల ఏర్పాటు



**ములుగు (ప్రతినిధి, మార్చి18 (జనం సాక్షి):** పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నియమా వాళ్ళని అనుసరించి రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించే లాగున జిల్లా ఎస్పీ డా.శబరీష్ జిల్లాలో గల పలు రహదారుల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా ములుగు డిఎస్పి జిల్లా ఎస్పి ఆదేశాలతో సోమవారం నాడు పలుచెక్ పోస్ట్ ల ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **ఏవో చంద్రన్ కుమార్**

**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 18 (జనం సాక్షి) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతు లు సద్వినియోగంచేసుకోవాలని ఏవో చంద్రన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతు వేదిక లనుండి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్ర వేత్తలు నేరుగా మాట్లాడే కార్యక్రమంలో నేడు ఉదయం10 గంటలకు మండలంలో ని చాగల్ రైతు వేదిక నందు సమావేశం నిర్వహించబ డునని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు వ్యవ సాయ విశ్వవి ద్యాలయం నుండి ప్రస్తుతం వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి డాక్టర్ బి శ్రీనివాస్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల రైతులకు వివరిస్తారని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మట్టేవాడ పోలీస్ సార్లు



**వరంగల్ ఈస్ట్ ,మార్చి 18 (జనం సాక్షి)**పదో తరగతి పరీక్ష రాసేందుకు బ్యాంకు కాలనీ లోని ఎస్సార్ హై స్కూల్ పరీక్షా కేంద్రానికి వచ్చిన సిలువేరు హనీ అనే విద్యార్థిని తాను చేరుకున్న పరీక్షా కేంద్రం సరైనది కాక ఆందోళన చెందుతుండడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న మటువాడ పోలీవ్ వారు ఆ విద్యార్థి హాల్ టికెట్ ను పరిశీలించి పరీక్ష సమయానికి 5 నిమిషాలు మాత్రమే ఉండి సమయం మించిపోతుండడంతో సిఐ గోపి స్వయంగా తన పోలీస్ వాహనంలోనే తీసుకువెళ్లి విద్యార్థి రాయవల్సిన పాతక్ మహల్ లోని ఎస్సార్ హై స్కూల్ పరీక్షా కేంద్రానికి చేర్చారు.దీంతో ఆ విద్యార్థి ఊపిరిపించుకున్నట్లు అయ్యింది విద్యార్థి చివరి నిమిషంలో బావోగ్వేదము తో ఉండటం తో ధైర్యం , ఆల్ ద బెస్ట్ చెప్పి మరి పరీక్ష కేంద్రంలో కి పంపడం జరిగింది ఇన్స్పెక్టర్ గోపి సకాలంలో స్పందించి చేసిన సర్వీస్ కి తల్లిదండ్రులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మండల పంచాయతీ అధికారిపై ఎంపీపీ దాడి చేయడం అమానుషం



**నల్లబెల్లి మార్చ్ 18 (జనం సాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పంచాయతీ అధికారిపై ఎంపీపీ దాడి చేయడం అమానుషమని ఎంపీడీవో నర్సింహా మూర్తి అన్నారు. మండల పంచాయతీ అధికారిపై జరిగిన దాడికి నిరసనగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో, ఎం పి ఓ కూచన ప్రకాష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శులు, కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేప టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో పంచాయతీరాజ్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. అలాంటి శాఖలు పనిచేసే ఎంపీఓ పై ఎంపీపీ దాడి చేసి కొట్టడం బాధాకరమన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మండల పంచాయతీ అధికారిపై దాడి చేసిన ఎంపీపీని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్ ,పద్మనాభ స్వామి, రజిత, శాంత, జ్యోతి, అనిత, శ్రావణ్, సుధాకర్, యాదగిరి, విష్ణు, రహీం, శ్రీకాంత్, రంజిత్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలోనే భోజనం చేయాలి

### సిడిపిఓ సరిత



**ఖానాపూర్ మార్చి 18 (జనంసాక్షి )**గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు అంగన్వాడీ కేంద్రాల లోనే మధ్యాహ్న భోజనం చేయాలని సిడిపిఓ సరిత అన్నారు. సోమవారం ప్రాజెక్టు పరిది. లోని సత్తెనపల్లి, పాత ఎల్లాపూర్-%ll% కేం( దాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా సిడిపిఓ మాట్లాడారు. టి హెచ్ ఆర్ ఇంటికి ఇవ్వకూడదని అలా చేయడం వల్ల గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు సకాలంలో పోషకాహారం అందే ప్రసక్తే లేదని సూచించారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలు చేసిన కుటుంబ సర్వేలను పి హెచ్ టి ఎస్ యాప్ లో పొందుపరచాలని సూచించారు. పోషణ పక్షం లో భాగంగా అన్ని కార్యక్రమాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వర్తించాలని సూచించారు. సిడిపిఓ వెంట సూపర్వైజర్ శ్రీలత ఉన్నారు.

## నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసిన అధికారులు



**కోమరంబీం (జనంసాక్షి)** బేజ్జూర్ మండల కేంద్రము సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.నాగర్ కర్నూల్ కోడేర్ మండల ఎంపివో పై దాడిచేసిన ఎంపిపిని కఠినంగా శిక్షించాలని నిరసన తెలిపారు.ప్రభుత్వ అదికారులపై దౌర్జన్యాలు చేయడం సరికాదని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపివో రమేష్ రెడ్డి.కార్యదర్శులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ బ్యూరో, మర్చి 18( (జనంసాక్షి ):** జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (%TSSWREIS HS%) లోనేటి నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం (41) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం (6698) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, అలాగే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. అదే విధంగా హెల్త్ క్యాంపులోని మందులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. అనంతరం సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అలాగే రిజిస్టర్ లను తనిఖీ చేసి పేపర్ కౌంటింగ్, సంబంధిత వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రా లను ఎస్కార్టుతో భద్రంగా తరలించాలని సంబంధిత సెంటర్ నిర్వా హకులను ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణను బాధ్యత తో సమర్ధవంతంగా చేపట్టాలి




**జనగామ, మార్చి18(జనంసాక్షి ):** ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్ధవ ంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్ లో 15-వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల ఎన్నికల రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించగా ఘన్పూర్(స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి ఆర్వో పరిధిలో చేపడుతున్న ఎన్నికల నిర్వహణ తీరును వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో వరంగల్ -15 (ఎస్సి) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 099- ఘన్పూర్(స్టేషన్), 100-పాలకుర్తి, అసెంబ్లీ సెగ్మెంట్ ల ఎన్నికల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించ వలసి ఉంటుందన్నారు. రోజువారీ నివేదికలు తప్పనిసరిగా అందిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కై అధికారులకు విధులు కేటాయించామని, విధులు సమర్ధవంతంగా నిర్వహించేందుకు అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించుకోవలసి ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణ తీరుపై, ఓటర్ల జాబితా రూపకల్పన పై సమాచారం ఇవ్వవలసి ఉన్నదన్నారు. ఎఫ్. ఎస్. టి., ఎస్.ఎస్.టి. టీమ్ లు నియోజకవర్గానికి 3 టీమ్ లు నియమించడం జరిగిం దన్నారు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా రిసెప్షన్ సెంటర్ లో టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పర్యవేక్షిస్తు న్నామ న్నారు. పార్లమెంటరీ నియోజక వర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నివేదికలను అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు సహాయ రిటర్నింగ్ అధికారులు 099-ఘన్పూర్ నియోజకవర్గం ఆర్డీఓ వెంకన్న, 100-పాలకుర్తి నియోజకవర్గం రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చేపడుతున్న ఏర్పాట్లను వివరిస్తూ ఘన్పూర్ లో290 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో44 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, పాలకుర్తి లో 294 పోలింగ్ కేంద్రాలలో 49 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.5 పోలింగ్ కేంద్రాలు మహిళలకు, దివ్యంగులకు, యూత్ కు ఒక్కొక్కటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పార్లమెంటరీ నియోజక వర్గ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎన్నికల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## కారోబర్ల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపిడిఓ కు వినతి



**మల్హర్,మార్చి18(జనం సాక్షి)** మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో కె.శ్యామ్ సుందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను తెలియజేసిన మల్హర్ మండల కారోబర్లు వారి సమస్య లను వెం టనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వనైనది.అనంతరం ఎంపిడివో కు కారో బర్లు సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్ కుమార్, కారోబర్లు మండల అధ్యక్షులు కనుకుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అ జ్మత్ అలీ, ప్రధాన కార్యదర్శి నారా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు జాలిగాపు శ్రీకాంత్, విజయగిరి బాపు, అజ్మీర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి దేవి బోనాల్లో పాల్గొన్న

### ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, మార్చి, 18 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని భీమారం మండలంలో గల లక్ష్మీదేవి అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ జి వివేకానంద స్వామి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను డప్పు చప్పులతో ఘనంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు తీర్థప్రసాదాలు పూజలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



# బిజెపికి ఓటు వేస్తే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారు ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాలు మేల్కోండి

## కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్



**భీమదేవరపల్లిబీమార్చి18(జనంసాక్షి)** బిజెపికి ఓటు వేస్తే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని సోమవారం ముల్కనూర్ లో వారు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చే అక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీలు హక్కులని మార్చకుండా మన హక్కులకి అధికారాలకి భంగం కలుగకుండా ఉండాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయకూడదు అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే రంగం సిద్ధం చేసింది బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు నుండి గత ప్రభుత్వాలు రాజ్యాంగం జోలికి వెళ్లలేదు గత పది సంవత్సరాల కాలంలో బిజెపి మోడీ ప్రభుత్వం కొన్నిరాష్ట్రాలలో కుల మతాలు సృష్టించి దేశాన్ని సర్వనాశనం చేయడం జరుగు తుంది తెలిపారు.కొన్ని రాష్ట్రాలలో దళితులను ఇష్టం వచ్చినట్టు శిక్షించడం జరుగుతుంది దేశంలో దళితులకు ప్రాముఖ్యత ఇవ్వనిబిజెపి మోడీ ప్రభుత్వం దేశంలో మేలుకొని ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీలకు చేసింది ఏమి లేదు గతంలో చేసిన కాంగ్రెస్ ప్రభుత్వము మాత్రమే ఎస్సీఎస్టీ బీసీలను అభివృద్ధి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఆదుకోవడం జరిగినది. ఇప్పటికైనా భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలు కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వారు అన్నారు.దేశంలో మోడీ సర్కార్ లో ప్రభుత్వ ఖజానాలను లావాదేవీలను ప్రైవేట్ వ్యాపారులకు తాకట్టు పెట్టారు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ప్రైవేట్ కరణచేశారు ఉద్యోగాలు నిలిపివేశారు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని వారి డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు,ఎల్కేపల్లి రామారావు,లింగం కృష్ణ,ఎల్కేపల్లి రాకేష్,అల్లకొండ సదానందం, సాతూరి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడాలోభాగంగా అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు అవగాహన



**భీమిని, మార్చి 18, (జనంసాక్షి) :**పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చిన్న గుడిపేట కేస్లాపూర్ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం ప్రోటీన్స్ పచ్చి కూరగాయలు ఆకుకూరల ప్రాధాన్యతను వివరించారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, దీని ద్వారా బిడ్డ ఆరోగ్యం గా పుడతాడని గర్భిణీలు పాలు పండ్లు పోషక పదార్థాలు ఎక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలను కంపల్సరిగా దాడించాలని, ముర్రుపాల ద్వారా చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుండి అందుతున్న పోషకపదార్థాలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని, అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భిణీలు ప్రతినెల ఆసుపత్రికి వెళ్లి చెక్ చేయించుకోవడంతో పాటు తీసుకోవాల్సిన మందులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, పద్మ, ప్రధానోపాధ్యాయుడు సంతోష్, ఉపాధ్యాయురాలు వివేక, గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతిఒక్కరు పాటించాలి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్



**నిర్మల్ బ్యూరో, మార్చ్18,జనంసాక్షి,**, ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం.సి.సి, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్సు బృందాలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు సంబంధించి వాహనాలు, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు అందిచాలని సూచించారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల లోపు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ పేరు, ఫోన్ నెంబర్, అలాగే పబ్లిషర్ పేరు, వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందని తెలియపర్చాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షున్నంగా పరిశీలించాలని మద్యం అలాగే 50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్.డి.ఓ రత్న కళ్యాణి, జడ్పి సీఈఓ గోవింద్, డీఈఓ రవీందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల.మార్చి18(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అయితే ప్రకాష్ రెడ్డిని తన నివా సంలో సోమవారం టేకుమట్ల కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల నాయకులు కొయ్యల చిరంజీవి,వంగ నరేష్,మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సతీష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ అభ్యున్నతకి తన వంతు ప్రయత్నం చేసి నాలాంటి యువకులు రాజకీయాల్లో రాణించడానికి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించి ముందుకు తీసుకు వచ్చిన ప్రకాష్ రెడ్డికి రాష్ట్రస్థాయిలో అధిష్టానం గుర్తించి కార్పొరేషన్ పదవి ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జెండాను సిద్ధాంతిని నమ్ముకుని పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు దక్కుతుంది అనడానికి ఇదొక నిదర్శనం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి,మార్చి18(జనం సాక్షి):-** వేసవిలో గ్రామీణ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మం చినీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో ఏటూరు నాగారం మండల ప్రజా పరిషత్ కార్యా లయం లో అధికారులతో సమీ క్ష సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ 3 నెలల పాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని,ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని,ఇల్లు శుభ్రం చేసుకు నెందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని, వీటికి ముడి నీటిని వాడాలని కోరారు. లీకేజీలు ఉన్న చోట వెంటనే అరికట్టాలని అధికారులను ఆదేశిం చారు .తాగునీటితో పాటు ,శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు.అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు,బోర్ వెల్సు ద్వారా నీటి ని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం డిప్యూటీ సీఈఓ రమాదేవి, డిఈ నాగేశ్వర్ రావు,తహసిల్దార్,ఎంపిడిఓ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ తేదీ ఖరారు



**ఖానాపూర్ మార్చి 18 (జనంసాక్షి)**రానున్న హెూలీ పండుగ నిర్వహి ంచేందుకు వేద పండితులు చక్రవర్తుల మూర్తి తేదీని ఖరారు చేశారు. సోమవారం స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజ్యం సురేష్ ల సమక్షంలో తేదీని ఖరారు చేశారు. ఈనెల 23వ తేదీన కామదానం, 24వ తేదీ ఆదివారం రోజున హెూలీ పండుగ నిర్వహించుకునేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కిషోర్ నాయక్, హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు, ప్రచార కార్యదర్శి శ్రీనివాస కృష్ణ స్వామి లతోపాటు వీడిసి సభ్యులు బీసీ రాజన్న, సతీష్ రావు దేశ్ పాండే లతోపాటు బీసీ రమేష్, గౌరీకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



బెల్లంపల్లి, మార్చి 18, (జనం సాక్షి) :బెల్లంపల్లి నియోజ కవర్గం నెన్నెల మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం అడిషనల్ కలెక్టర్ రాహుల్ తనిఖీ చేశారు. ఇన్విజిలే టర్లు తమ విధులను ఖచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించారు. సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మైలారం పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు. రాబోయే లోక్ సభ ఎన్నికలు జరుగనున్నందున పోలింగ్ కేంద్రంలో అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ సబ్బ రమేష్, ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, గిర్దవర్ గణేష్, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



నిర్మల్ బ్యూరో, మార్చ్18 ,జనం సాక్షి,, జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. సోమవారం నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉద యం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష కొనసాగనుంది .నిమిషం నిబంధన ఎత్తివేతతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ పరీక్ష కేంద్రాలు: 37 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు : 10 ఉన్నాయి. పరీక్షల నిర్వహణ కోసం 493 మంది సిబ్బంది నియమించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ల మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. మొదటి రోజు ప్రథమ భాష పరీక్ష కు 8923 మందికి గాను 8903 మంది హాజరు అయినారని, 20 మంది గైర్హాజరు అయినారని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రవీందర్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ రోజు పలు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారు.

## పది పరీక్షలకు వంద శాతం హాజరు

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### సి ఐ సైదారావు



ఖానాపూర్ మార్చి 18 (జనంసాక్షి)పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మొదటి రోజు సోమవారం 100 శాతం విద్యార్థులు హాజరు అయినట్లు ఎంఈఓ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 683 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 100 శాతం విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. కాగా పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ శివరాజు సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే సీఐ సైదారావు పద పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సైదారావు మాట్లాడారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరు సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేశామని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పట్టణంలోని జిరాక్స్ సెంటర్ల యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేశామని పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట తరువాత జిరాక్స్ సెంటర్లను తెరుచుకొని వారి వ్యాపారాలను యధావిధిగా కొనసాగించుకోవాలని వ్యాపారులకు ఆయన సూచన ప్రయంగా చెప్పారు. సిఐ వెంట ఎస్సై జి.లింబాద్రి, సిబ్బంది ఉన్నారు.

# మొబైల్ మైకం కళ్ళకు శాపం

దెబ్బ తింటున్న మానవ సంబంధాలు.

మందగిస్తున్న మెదడు, వెన్నుముక.

సెల్ ఫోన్ బానిసల్లో 11 - 18 ఏళ్ల వారే అధికం



బెల్లంపల్లి, మార్చి 18, (జనంసాక్షి) :నేటి సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరు స్మార్ట్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. ముఖ్యంగా పిల్లలు ప్రతిదానికి మారాం చేయడం, వారికి తల్లిదం డ్రులు మొబైల్ ఫోన్లు ఇచ్చి బుజ్జగించడం నిత్యకృత్యంగా మారింది. ఏఇంట్లో చూసినా పసిపిల్లలు మొదలుకొని పదేండ్ల పిల్లల వరకు మొబైల్ ఇవ్వక పోతే ముద్ద ముట్టడం లేదు. కాని ఇది మంచి పద్ధతి కాదని పలు సంస్థలు స్పష్టం చేస్తు న్నాయి. సమాజంలో ఎక్కువగా 11 - 18 మధ్య వయస్సులు ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు బానిసలుగా మారుతున్నారు. అతిగా మొబైల్ మైకంలో పడితే కళ్ళకు లేని సమస్యలను కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరిక. తల్లిదండ్రులు చిన్న చిన్న చిట్కాలతో చిన్నారులను మొబైల్ నుంచి దూరం చేయాలి. దూరం చేద్దాం ఇలారెండేండ్ల లోపు చిన్నారులకు ఫోన్లు, ట్యాబ్ లు, ఇతర గాడ్జెట్లు ఇవ్వకూడదు. వారి తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల సంరక్షణలోనే ఉండాలి. 5 - 17 లోపు పిల్లలు రోజులో రెండు గం టలకు మించి ఫోన్ ఉపయోగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లకు అతుక్కు పోయిన పిల్లలపై తల్లిదండ్రులు కేకలు వేయడం, అరవడం సమస్యకు పరిష్కారం కాదు. ముందు వారికి సెల్ ఫోన్ ను దూరం చేయడంపై ద్రుష్టి సారించాలి. అందులో భాగంగా ఇంట్లో పిల్లలతో చిన్నపాటి చర్చలు, ఇతర కార్యక్రమాలు చేపట్టాలి. వారు ఆటలకు అంకితమయ్యేలా చూడాలి. కొత్త అభిరుచులను అలవాటు చేయాలి. వారిలోని సృజ నాత్మక ఆలోచనలు వెలికి తీసి, వాటికి కార్యరూపం ఇచ్చేలా ప్రోత్స హించాలి. పడుకునే ముందు పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదు. వారంలో ఒకరోజు ఫోన్ లేకుండా తినే రోజుగా ( నో ఫోన్ డే ) పాటించాలి. స్టడీ అవర్స్ లో సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి. రంగులు వేయడం, పెయింటింగ్, చెట్లు ఎక్కడం, సైక్లింగ్, గార్డెనింగ్, పార్కులోకి తీసుకెళ్లడం, ఫ్రెండ్స్ తో నిత్యం కలవడం, సైన్స్ ప్రయోగాలు నిర్వహించడం ద్వారా ఫోన్ల వాడకాన్ని తగ్గించవ చ్చు.అనర్థాలు అనేకం. అతిగా ఫోన్లు వీక్షించడం వల్ల ద్రుష్టి లోపాలు తలెత్తుతాయి. కంటి చూపు మందగిస్తుంది. మానసికంగా బలహీన పరుస్తుంది. అతిగా స్పందించే తత్వాన్ని పెంచుతుంది. ఫోన్లకు అతుక్కు పోవడం వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటాయి. సామా జిక నైపుణ్యాల పైన దుష్ప్రభావం పడుతుంది. చదువు మంద గిస్తుంది. దూకుడు స్వభావం పెరుగుతుంది. చిరాకు, మానసిక స్థితిలో మార్పులు, నిద్రలేమి, తలనొప్పి, నిరాశ, ఆందోళన, తదితర సమస్యలు వ్యసనాలకు దారి తీస్తాయి. స్క్రీన్ టైమ్ అధికం అయితే కండ్లతో పాటు వెన్నుపూస, మెదడు పనితీరు మందగిస్తుంది. మొబైల్ స్క్రీన్ నుంచి వెలువడే నీలిరంగు కాంతి మెదడులో మెలటోనిన్ ను ఉత్పత్తిని నిరోధిస్తుంది. దీనితో మెదడు నిద్ర పోతుంది. ఇది ఏకాగ్రతను దెబ్బతీస్తుంది.

## శ్రీ నాగులమ్మ మినీ జాతర(సుంకు పండుగ) కరపత్రాల ఆవిష్కరణ



మంగపేట మార్చి18( జనంసాక్షి) మండలంలోని గిరిజన దేవార అయినా శ్రీ నాగులమ్మ మినీ జాతర (సుంకు పం డుగ) కరపత్రలను సోమవారం ఆలయ ధర్మకర్త,బాడిష రామకృష్ణ స్వామీజీ ఆవిష్కరించారు. మండ లంలోని రాజు పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో బాడిష నాగ రమేష్ అధ్యక్షతన ఆలయ పూజారులు, వడ్డేలతో మినీ జాతర పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణ స్వామీజీ శ్రీ నాగులమ్మ మినీ జాతర తేదీలను ప్రకటించి జాతర కరపత్రాలు ,పోస్టర్ లను ఆవిష్కరన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి సుంకు పండగ జాతర మార్చి 26 వ తేది నుండి మార్చి 29 వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 26 మంగళ వారం రోజున మండె మెలుగుట కార్యక్రమంతో జాతర ప్రారంభ మవుతుందని, 27న అమ్మవారికి ప్రత్యేక పూజలు,28 గురువారం రోజున "సుంకు పండగ" నిర్వహించి చివరి రోజైన శుక్రవారం నాడు అమ్మ వారి ఉత్సవ విగ్రహాన్ని జాతర మాడ వీధుల్లో ఊరేగించ నున్నట్లు రామకృష్ణ స్వామీజీ వెల్లడించారు.పూర్తిగా గిరిజన సంస్కృతి సంప్రదాయ పద్ధతుల్లో జరిగే ఈ జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, నవీన్,ముగబోయిన శివ,సోడి శ్రీను,వడ్డెలు మడకం లక్ష్మయ్య ,కుర్సంపుల్లయ్య, కట్టం సమ్మక్క, ఈసం సమ్మక్క, చౌలం భవాని, మడకం సుప్రజ, కుర్సం వీరమ్మ, పావని, స్వరూప, కారం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్ ఈస్ట్, మార్చి 18 (జనం సాక్షి) సోమవారం వరంగల్ నగరం లోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగు తున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతి ఇవ్వవద్దని, డిఇఓ, చీఫ్ సూపరి ంటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహరి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట డీఈ ఓ వాసంతి,చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే అద్భుత ఫలితాలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



**వరంగల్ బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి)** వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసినపుడు వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం రెండు రోజుల సమావేశాలను సోమవారం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయగా కలెక్టర్ వాటిని పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రైతులు ఒకరి నుంచి ఒకరు పంటల సాగు విధానంలో వారి వారి అనుభవాలను తెలుసుకుంటూ అనువైన పద్ధతులను అవలంబించడం వలన వ్యవసాయంలో గణనీయమైన ప్రగతిని సాధించవచ్చని పేర్కొన్నారు. మెరుగైన పద్ధతుల కోసం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ లాభసాటి వ్యవసాయం దిశగా రైతులు సాగాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా వివిధ పంటలలో విభిన్న రకాలను వృద్ధి చేస్తూ యాజమాన్య పద్ధతులను అవలంబించడం లో కృషి చేస్తున్న, వివిధ వ్యవసాయ సాంకేతికతలను రూపొందిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ, మధ్య తెలంగాణ మండల వ్యవసాయ శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ సమావేశంలో ఏడీఆర్ రావుల ఉమారెడ్డి 2022 -23 సీజన్లో పరిశోధన ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాతావరణ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, వివిధ పంటలలో చీడపీడల వలన కలిగిన నష్టము, వివిధ పంటలలో వృద్ధి చేసిన రకాలు, రాబోయే సీజన్లో విడుదల చేయబోయే రకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురాం రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ బి. సుధారాణి జెడిఎ సుజాత, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఉషా దయాల్, హనుమకొండ జిల్లా వ్యవసాయశాఖ జెడి రవీందర్ సింగ్, డిహెచ్ఎస్ఓ శ్రీనివాస్, వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. దిలీప్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మాలతి, ఆర్ఈఏసి సభ్యులు రాణాప్రతాప్,తదితరులతో పాటు మధ్య తెలంగాణలోని 11 జిల్లాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బిసి వాటా సాధించే వరకు పోరాడుతాం

**చట్టసభల్లో బీసీల వాటాకై పోరాడాలి**
**పాపన్న కోట నుండి ఢిల్లీ కోటాను ఢీకొందాం**
**బీసీలను విస్మరిస్తే కేంద్ర ప్రభుత్వాలను మట్టుబెడతాం**
**ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్**
**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ గౌడ్**



**పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి)** జనాభాలో 65 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో పాట సాధించేవరకు పోరాడాలని ఏ ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీలకు బాట కల్పిచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా జైంట్ యాక్షన్ కమిటీ నిర్వహించిన యాత్రలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వ్యక్తి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు వాటా కోసం పాపన్న కోట నుండి ఢిల్లీ కోటాను ఢీకొంటామని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది బీసీలు ఉన్నారని, చట్ట సభల్లో బీసీలను ఇస్తే కేంద్ర ప్రభుత్వాలను మట్టు పెడతామని హెచ్చరించారు. బీసీలకు వాట కల్పించేంతవరకు పోరాటం ఆగదని తెలిపారు. ఉత్పత్తిలో సగానికి ఎక్కువ భాగంలో బీసీలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఆర్థిక , భాగస్వామ్యం అందిస్తున్నప్పటికీ పరిపాలన వ్యవస్థలో చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ఇన్నేళ్లలో పాలకులంతా విఫలమయ్యారని విమర్శించారు. ఖలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్ లను తుంగలో తొక్కిన పాలకులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుకోవడంలో చిత్తశుద్ధితో పనిచేశారని, నూటికి 65 శాతం ఉన్న బీసీలకు అపారమైన నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. . బీసీ జనాభాను అన్ని పార్టీలు ఓటు బ్యాంకు గానే ఉపయోగించు కుంటున్నాయి తప్ప బీసీలను రాజులుగా పాలకులుగా గుర్తించడంలో అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు అన్ని ఆచరణలో బీసీ వ్యతిరేకమైనవే అని విమర్శించారు. చట్ట చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు పండుగ సాయన్న , చాకలి ఐలమ్మ, షేక్ బందగి, సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య లాంటి అనేకమంది అమరుల స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు జెండాలు మోసి ఏ జెండాలు తయారు చేసిన మనం ఇకనైనా మేల్కొని మన రాజ్యం కోసం పాటుపడాల్సిన అవసరం ఆసన్నమైందని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇప్పటికైనా బీసీ సమాజం అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలను వదిలేసి మహోధృతంగా సాగుతున్న చట్టసభల్లో బీసీ వాటా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో రిజర్వేషన్ వాటా కల్పించినప్పుడే మహిళల హక్కులు కూడా కొనసాగుతాయని మహిళలు ఆత్మగౌరవంతో బ్రతికే రోజులు వస్తాయని పటేల్ వనజ అన్నారు. ఈ కార్యక్రమం లో చాపర్తి కుమార్.అరుణ,వనజ, మాజీ ఎంపీటీసీలు భూమ రంగయ్య, కమ్మగాని పరమేశ్వర్, మూల వెంకటేశ్వర్లు, కమ్మగాని వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య, కొనకటి కళింగ రాజు ,పులి గణేష్, సంఘి వెంకన్న, ఏదునూరి మదర్, ,పోలాస సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆరంభమైన మల్లన్న ఉత్సవాలు



**ఖానాపూర్ మార్చి 18 (జనంసాక్షి)** మండలంలోని తర్లపాడు గ్రామంలో ఉద్యమంలో మల్లన్న ఉత్సవాలు అట్టహాసంగా ఆరంభం అయ్యాయి. సోమవారం నూతనంగా నిర్మించిన అగ్గి మల్లన్న ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా విగ్రహ ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చివరి రోజు జాతర మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంతో పాటు సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు తరలివస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

# అవినీతి రహిత పాలనకోరకు మూడోసారి మోదీని గేలిపిద్దాం బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, మార్చ్18,** కేంద్రంలో అవినీతి రహిత పరిపాలన కొరకు మరోసారి మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలని బీజేఎల్పీ నేత మహేశ్వరెడ్డి అన్నారు, సోమవారం జగి త్యాలలో నిర్వహించిన విజయ సంకల్ప బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి కుటుంబం లేదంటున్న విపక్షాల కు సిగ్గులేదని,ఎద్దేవా చేసారు, మోదీకి దేశప్రజలందరు కుటుంబ సభ్యులేనని,వేములవాడ రాజన్న ఆశీర్వాదం తో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిపించి కానుకగా ఇద్దామని అన్నారు.ఇప్పటికే ప్రపంచ దేశాల్లో భారత్ బలమయిన ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందని,మన ధర్మం నాలుగు కాలాల పాటు నిలబడాలన్న మోడీని మూడోసారి గెలిపించాలని అన్నారు.పదేళ్లు కేంద్రంలో యూపీఏ కు అధికారం అప్పగిస్తే... భూమిలోని బొగ్గు స్కాం నుంచి ఆకాశంలోని 2జీ స్కాం వరకు చేయనీ అవినీతి లేదని పేర్కొన్నారు.ఉద్యమ పార్టీ అని తెలంగాణలో పదేళ్లు బీఆర్ఎస్ కు అధికారం ఇస్తే కాళేశ్వరం నుంచి కరెంట్ వరకు అవినీతి చేసి, ఇప్పుడు ప్రతిఫలం అనుభవిస్తున్నారని అన్నారు.మొన్నటికి మొన్న రాష్ట్రంలో గ్యారంటేలు, వారంటీలు, వంద రోజుల్లో అమలు చేస్తామంటే..నమ్మి కాంగ్రెస్ కు అధికారం ఇస్తే... వాళ్లు ఇచ్చిన హామీలు చేయలేమని వంద రోజుల్లోనే చేతులెత్తేసిందని ,ఇప్పుడు ఏం ముఖం పెట్టుకుని లోకసభ ఎన్నికల్లో ప్రచారానికి వస్తారో ,గ్యారంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ కు వారంటీ లేకుండా ప్రజలే చేస్తారని అన్నారు.

# శ్రీరామనవమి వేడుకలు అంబరాన్ని అంటాలి

## వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి)** ఏప్రిల్ 17న జరిగే శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వల్మిడి సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యామహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచేందుకు గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శ్రీరామనవమి సంద ర్భంగా కళ్యాణ ఉత్సవాలపై ఏర్పాట్లను పరిశీలించి దిశా, నిర్దేశం నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనా రాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు బొమ్మలని భాస్కర్ గౌడ్, పోగు శ్రీనివాస్, నీరటి చంద్రయ్య, పాలెపు సత్తయ్య, లోనే శ్రీనివాస్, లావుడియా భాస్కర్ నాయక్, భాస్కర్, హరీష్, ఐలేష్, బీసు యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ లను సందర్శించిన ఎం పీ ఓ



**ఖానాపూర్ మార్చి 18 (జనంసాక్షి)**రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని తిమ్మాపూర్ శివారులో గల పోలింగ్ బూత్ లను సోమవారం ఎం పి ఓ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద వసతులతో పాటు ఇతర వివరాలను సేకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ లను సందర్శించినట్లు ఆయన తెలిపారు. లోక్ సభ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ 13వ వార్షికోత్సవం

### ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిపి



**మల్హర్, మార్చి 18(జనంసాక్షి)** మండలంలో పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ లో సోమవారం అంగరంగావైభవంగా 13వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్స్ పాల్ వాలా శశిధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా హాజరైన మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు మాట్లాడారు నేటి చిన్నారులే రేపటి పౌరులున్నారు.13 ఏళ్లుగా విద్యార్థులకు తన వంతుగా విద్యానందిస్తూ, తక్కువ పిజులతో పేద విద్యార్థులకు విద్యానందిసున్న కరస్పాండెంట్ శశిధర్ రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దతూండ్ల మాజీ సర్పంచ్ ఇనుగంటి విజయ నాగేశ్వర్ రావు, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు,జర్నలిస్టులు,రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం వైద్యులకు సూచన

### ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల.మార్చి18(జనంసాక్షి)** మెరుగైన వైద్యం కోసం వైద్యులకు సూచనలు చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఎంపేడ్ గ్రామానికి చెందిన అడ్డురి కార్తీక్ గత 6 రోజుల క్రితం పురుగుల మందు తాగి ప్రాణాపాయ స్థితిలో హనుమకొండ రోహిణి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని బాధితుని పరామర్శించారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగని వైద్యం అందించాలని కోరారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,వంగ నరేష్ లు ఉన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం



**పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి)** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల్లో చదివే 707 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పాలకుర్తి ల గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 4 పరీక్ష కేంద్రాలు నిర్వహించామని 637 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మండలంలోని గూడూరు ప్రమాణ ఉన్నత పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థిని, విద్యార్థులు స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగూడెం ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరయ్యారు తెలిపారు.

## చెక్ పోస్ట్ వద్ద నిత్యం అప్రమత్తంగా ఉండాలి




**దంతాలపల్లి మార్చి 18(జనం సాక్షి)**ఈ ఏడాది మేలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వివేక్రం, ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని వాహనాల తనిఖీ చేసే సమయంలో రేడియం జాకెట్స్ వేసుకోవాలని, టార్చ్ లైట్స్ వినియోగించాలని, రహదారిపై బారి కెట్స్ ఉపయోగించి వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. తనిఖీ చేసిన వివరాలను రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. డబ్బు, మద్యం, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ వద్ద అవసరమైన అన్ని భద్రత ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్రం, ఎస్సై కరుణాకర్, పోలీస్ సిబ్బంది రాజు, గణేష్, బిక్షపతి, బగ్గు, తదితరులు ఉన్నారు

# మంచినీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మంచినీటి వృధా కాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్, గ్రిడ్, మిషన్ భగీరథ అధికారులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాపై మున్సిపల్, గ్రిడ్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి నీళ్ళు అందడం లేదంటే అందుకు కారణాలు సమగ్రమైన అవగాహన ఉండాలని అన్నారు. నీటి సరఫరాలో సమయపాలన పాటించాలని చెప్పారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వ్యర్ధాలు సేకరణ, మంచినీటి, నీటి సరఫరాలపై నివేదికలు అందచేయాలని, రానున్న వారం రోజుల్లో సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. మంచినీటి వృధాను అరికట్టడం ద్వారా ప్రతి ఇంటికి సమృద్ధిగా నీరు అందించేందుకు అవకాశం ఉందని అన్నారు. నీటి వృధాను అరికట్టాల్సిన బాద్యత మీపై ఉందని తెలిపారు. నీటి వృధాను అరికట్టేందుకు వాల్స్ సక్రమంగా పనిచేస్తున్నాయో, లేదో పరిశీలించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సరఫరాపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సహాయం కొరకు ప్రజలు కాల్ చేస్తే తక్షణమే స్పందించాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీని ఆరు జోన్లుగా విభజించి మంచినీటి సరఫరా చేస్తున్నామని, జోన్ల వారీగా నీటి సరఫరాపై సమగ్రమైన నివేదికలు అందజేయాలని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న కుళాయిలకు మోటర్లు వినియోగించే వ్యక్తులపై పోలీసు కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. మంచినీటి వినియోగం, నీటి సంరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కొందరు ఎక్కువ నీరు వినియోగించడం వల్ల నీటి వృధా కావడంతో పాటు భూగర్భ జలాల సైతం అడుగంటిపోతున్నాయని, నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో ప్రయివేట్ బోర్వెల్స్ ఎన్ని ఉన్నాయో జాబితాని అందజేయాలని అన్నారు. కొన్ని గృహాలకు ఎక్కువ నీరు, కొన్ని గృహాలకు తక్కువ నీళ్లు రావడం వల్ల సమస్య వస్తుందని అట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. నీటి సరఫరాలో సమపాలన పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వార్డుల్లో యువతను మంచినీటి సరఫరా గ్రూపులో యాడ్ చేయడం వల్ల సమాచారం తెలుసుకోవడంతో పాటు తక్షణమే పరిష్కరించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. మంచినీటి సరఫరాలో లైన్ ఆపరేటర్లు అలసత్వం వహిస్తున్నారని, పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. మున్సిపాలిటీ నుండి వేతనాలు తీసుకుంటున్నారు, కాబట్టి మున్సిపాలిటీ కొరకు అలాగే ప్రజల కొరకు పనిచేయాలని ఆయన సూచించారు. మంచినీటి సరఫరలో సమస్య వస్తే చర్యలు తప్పవని లైన్ ఆపరేటర్లను హెచ్చరించారు. మంచినీటి సరఫరాలో ఈ మూడు నెలలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు కూడా మంజూరు చేయెద్దని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు వద్ద ఆపరేటర్లు, ఏఈ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. మీరు చేసేది చాలా గొప్ప పని అని, సక్రమంగా పని చేయాలని ఆయన సూచించారు. ప్రతి నీటి చుక్క చాలా విలువైనదని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రజారోగ్య శాఖ ఈ ఈ రాజ్ కుమార్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు, డిఈ పరమేశ్వరి, లైన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ముల్కలపల్లి-మొగుళ్లపల్లి శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర హుండీల లెక్కింపు

### హుండీలలో భక్తులు వేసిన కానుకలు 7 లక్షల 81 వేల 400 రూపాయలు



**చిట్యాల /మొగుళ్లపల్లి** (జనంసాక్షి) మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్ళపల్లి గ్రామాల మధ్యన గత నెల ఫిబ్రవరి 21, 22, 23న జరిగిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ ఏర్పాటుచేసిన 9 హుండీలలో భక్తులు వేసిన కానుకలను సోమవారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర ప్రాంగణంలో పోలీస్ బందోబస్తు మధ్య దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో జాతర కమిటీ సభ్యులు లెక్కించారు. భక్తులు 9 హుండీలలో వేసిన కానుకలు 7 లక్షల 81 వేల 400 రూపాయలు వచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. భక్తులు వేసిన కానుకలను శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం చుట్టూ ఉన్న వాగులకు రెయిన్ వాల్ నిర్మించాలని, లేకుంటే వర్షాకాలంలో వచ్చే వరదలకు వాగులు ఉప్పొంగి జాతర ప్రాంగణం కొట్టుకుపోతుందని, దీనిపై సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పెయింటర్ల సంఘం అధ్యక్షుడిగా భాస్కర్

**పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి)** పెయింటర్ల సంఘం మండల అధ్యక్షుడిగా పాలకుర్తి గ్రామానికి చెందిన గాజుపాక భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులుగా రవి, మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గాదెపాక సోమన్న, ప్రచార కార్యదర్శిగా పాలడుగు ప్రశాంత్, కోశాధికారిగా గ్యార సురేష్, లతో పాటు అజయ్, తూటి పరుశరములు ఇరుగు అశోక్, మల్లేష్, కుమార్, తదితరులు ఎన్నుకున్నారు.



## గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలి

### డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, మార్చ్ 18 ,జనంసాక్షి,,** నిర్మల నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామంలో ఇంటింటికి వివరించాలని సూచించారు గ్రామ, మండల, పట్టణంలోని వార్డు కమిటీలను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.